పాఠం 15

# దేవుని చిత్తాన్ని చేయడానికి ఇతరులకు సహాయం చేయడం

మీరు నేర్చుకుంటున్న దాని గురించి ఇతరులకు ఎందుకు చెప్పాలి? (*1*)
సువార్తను మీరు ఎవరికి చెప్పవచ్చు? (*2*)
మీ ప్రవర్తన ఇతరులపై ఏ ప్రభావాన్ని చూపగలదు? (*2*)
సంఘంతో కలిసి మీరు ఎప్పుడు ప్రకటించవచ్చు? (*3*)



1. ఇప్పటికల్లా మీరు బైబిలు నుండి అనేక మంచి విషయాలు నేర్చుకున్నారు. మీరు క్రైస్తవ వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేసుకోవడానికి ఈ జ్ఞానం నడిపించాలి. (ఎఫెసీయులు 4:22-24) మీరు నిత్యజీవం పొందడానికి అలాంటి జ్ఞానం అత్యావశ్యకం. (యోహాను 17:3) అయితే, ఇతరులు కూడా రక్షింపబడేలా వారూ సువార్తను వినడం అవసరం. నిజ క్రైస్తవులందరూ ఇతరులకు సాక్ష్యమివ్వాలి. అది దేవుని ఆజ్ఞ.—రోమీయులు 10:10; 1 కొరింథీయులు 9:16; 1 తిమోతి 4:16.



2. మీరు నేర్చుకుంటున్న మంచి విషయాలను మీకు సమీపంలో ఉన్నవారికి చెప్పడం ద్వారా మీరు ప్రారంభించవచ్చు. వాటిని మీ కుటుంబానికి, స్నేహితులకు, తోటి విద్యార్థులకు, తోటి ఉద్యోగస్థులకు చెప్పండి. మీరలా చేసేటప్పుడు దయ, సహనం కల్గివుండండి. (2 తిమోతి 2:24, 25) ప్రజలు తరచూ, ఒక వ్యక్తి చెప్పేదాన్ని వినడం కంటే ఎక్కువగా అతని ప్రవర్తనను గమనిస్తారని జ్ఞాపకముంచుకోండి. కాబట్టి మీరు ఇతరులకు చెప్పే వర్తమానాన్ని వినేలా మీ మంచి ప్రవర్తన వారిని ఆకర్షించగలదు.—మత్తయి 5:16; 1 పేతురు 3:1, 2, 16.

3. కొంత కాలానికి, యెహోవా సాక్షుల స్థానిక సంఘంతో కలిసి ప్రకటించే పనిని ప్రారంభించడానికి మీరు అర్హులు కావచ్చు. మీ అభివృద్ధిలో ఇదొక ప్రాముఖ్యమైన మెట్టు. (మత్తయి 24:14) ఎవరైనా ఒకరు యెహోవా సేవకులుగా తయారై, నిత్యజీవాన్ని పొందగలిగేలా మీరు వారికి సహాయం చేయగలిగితే ఎంత ఆనందంగా ఉంటుందో కదా!—1 థెస్సలొనీకయులు 2:19, 20.

